
3

# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి

■ పట్టిష్ట భద్రత ఏర్పాటు చేయాలి ■ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా


ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 29 నవంబర్ 2025 | ■ 10 పేజీలు


## పంచాయతీ ఎన్నికల్లో

# సొంత ఎజెండాకే సై

■ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ■ పార్టీలు బలపర్చినా అన్ని వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నం

■ ఇతర పార్టీల నేతలతో లోపాయికారి ఒప్పందాలు ■ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఆశావహులు ■ తప్పని మద్యం తిప్పలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు అభ్యర్థులు అన్నివర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు సొంత ఎజెండాను అమలు చేస్తున్నారు. ఏ పార్టీ మద్దతు పలికినా పార్టీ ఎజెండాను పక్కన పెట్టి సొంత ఎజెండాతో ముందుకు వెలుతున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ఇతర పార్టీలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటున్నారు. అన్ని వర్గాల మద్దతుతో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ పార్టీలు తమ అభ్యర్థులను పోటీలో నెలబెడుతున్నాయి. ఒక పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకుసాగుతున్నారు. తాము సర్పంచ్‌గా ఎన్నికయితే గ్రామానికి ఏం చేస్తారో హామీ ఇస్తున్నారు. నామినేషన్లకు శనివారమే చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీ కసరత్తు చేస్తున్నారు. మరో వైపు భారీగా ఖర్చు చేసేందుకు సైతం వెనకాడడం లేదు. మైనర్ పంచాయతీల్లో రూ.10లక్షల వరకు, మేజర్ గ్రామపంచాయతీల్లో రూ.50లక్షల వరకు ఖర్చు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో మద్యం పంపిణీ పాత్ర కీలకం కావడంతో ముందస్తుగానే మద్యం నిల్వలు డంప్ చేసుకుం టున్నట్లు సమాచారం. ఎలాగే ఎన్నికల్లో గెలిచేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

7లో

## ఆదిలాబాద్‌లో ఆక్రమణలపై కొరడా

హైకోర్టు ఆదేశాల మేరకు భుక్తాపూర్ కాలనీలో అక్రమ నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు

మున్సిపల్ స్థలాలు, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు హెచ్చరించారు. శుక్రవారం భుక్తాపూర్ కాలనీలో రోడ్డును అక్ర మించి చేపట్టిన నిర్మాణాలను హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించారు. రోడ్డుపై అక్రమ నిర్మా ణాలు చేపట్టారంటూ గందేవార్ మోహన్ ఇంటి యజమని వీరేందర్‌పై హైకోర్టులో కేసు వేశారు.


3



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను ఇతర ప్రాంత వాసి అని కొందరు పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తాను ఈ ప్రాంతంలోనే సిర్పూర్(యూ) మండలంలో పుట్టి పెరిగి అక్కడ, ఇక్కడ ఉద్యోగం చేశానని గుర్త చేశారు.

## గిరిజన ప్రాంతాల్లో జీసీసీ అభివృద్ధికి కృషి చేయాలి

జీసీసీ ఉట్నూరు డివిజనల్ మేనేజర్ సందీప్

గిరిజన సహకార సంస్థ (జీసీసీ) అభివృద్ధికి కృషి చేయాలని జీసీసీ ఉట్నూరు డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ అన్నారు. కాగజ్‌నగర్‌లోని జీసీసీ సోసైటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జీసీసీ తరుపున గిరిజన ప్రాంతంలో ఉన్న డీఆర్‌డీపోలను బలోపేతం చేసి, బియ్యంతో పాటు ఇతర వస్తువులు తక్కువ ధరలకే అందించాలని చెప్పారు. అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలన్నారు. ధాన్యం, కందులు, మొక్కజొన్న, సోయా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



## సీసీఐ అధికారుల పనితీరుపై పత్తి రైతుల ఆగ్రహం

■ వ్యాపారులకో న్యాయం.. రైతులకో న్యాయమా?

■ సీసీఐ అధికారులు ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారంటూ రైతుల ఆవేదన..




2

## భోజనంలో నీళ్ల చారు.. రచ్చ రచ్చ చేసిన విద్యార్థులు

■ పురుగుల అన్నం ఎట్లా తినాలి సార్..

■ నీళ్ల చారుతో అన్నం పెడుతున్నారని ఆందోళన

■ కొటాల ప్రధాన రోడ్డుపై బైఠాయించి విద్యార్థుల నిరసన

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 2వ విడత, 3వ విడత రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం మొదటి విడత నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముక్రా '(కే)లో ఒక్కరోజు ముందే దీక్షా దివస్ ఉత్సవాలు



**ఇచ్చోడ, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలోని ముక్రా (కే) గ్రామంలో ఒక రోజు ముందుగానే దీక్షా దివస్ వేడుకలు జరుపుకున్నారు. ఎడ్ల బండిపై కేసీఆర్ ఫొటో పెట్టి, డప్పులు వాయిస్తూ ఊరంతా తిరిగారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దశాబ్దన్నరం క్రితం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే గొప్ప త్యాగనిరతితో దీక్షను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ముక్రా (కే) గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. చావు నోట్లో తలపెట్టిన కేసీఆర్ సాహసాన్ని నెమరేసుకుందామని అన్నారు. కేసీఆర్ లేకుండా ఇంకా 300 ఏండ్లయినా తెలంగాణ వచ్చేది కాదన్నారు. సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే ఆదర్శంగా నిలిపారని, మళ్లీ కేసీఆర్ వస్తేనే తెలంగాణ ప్రజల బ్రతుకులు బాగుపడతాయని, కేసీఆర్ తప్ప మరో నాయకుడు తెలంగాణను అభివృద్ధి చేయలేడని, దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన దినమని అన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేదాకా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో పార్టీ కోసం ఎల్లవేళలా పని చేస్తూనే ఉంటామని, కేసీఆర్ చిత్రపటాన్ని ఎడ్లబండిపై పెట్టి డప్పులు వాయిస్తూ కేసీఆర్ చిత్రపటానికి గ్రామంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని
# పరిశీలించిన అదనపు కలెక్టర్

**మామడ, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంతో పాటు పొన్కల్, అనంతపేట గ్రామంలోని నామినేషన్ కేంద్రాలను శుక్రవారం శిక్షణ అదనపు కలెక్టర్ రాకేష్ పరిశీలించారు. నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొన్కల్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి స్కిల్
# డెవలప్‌మెంట్ లీడర్ షిప్ అవార్డు

**ముథోల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలకు 'స్కిల్ డెవలప్‌మెంట్ లీడర్ షిప్ అవార్డు-2025' లభించింది. విద్యార్థుల ఉద్యోగ నియామకాలలో అంతర్జాతీయ, ప్రభుత్వ ఉద్యోగాలలో భాగస్వామ్యం, పరిశోధన, సాంకేతికత, యువ నాయకత్వం వంటి అంశాలలో గణనీయమైన పురోగతి సాధించినందుకు అవార్డు దక్కింది. అవార్డు రావడం పట్లకళాశాల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.



# ఆదిలాబాద్‌లో ఆక్రమణలపై కొరడా


## హైకోర్టు అదేశాల మేరకు భుక్తాపూర్ కాలనీలో అక్రమ నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** మున్సిపల్ స్థలాలు, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు హెచ్చరించారు. శుక్రవారం భుక్తాపూర్ కాలనీలో రోడ్డును అక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైకోర్టు అదేశాల మేరకు మున్సిపల్ అధికారులు తొలగించారు. రోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ గందేవార్ మోహన్ ఇంటి యజమాని వీరేందర్‌పై హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు నుంచి ఆదేశాలు రావడంతో మున్సిపల్ అధికారులు శుక్రవారం జేసీబీ సాయంతో దుకాణాలను కూల్చివేశారు. ముందుగానే అక్కడ ఉన్న దుకాణాల వారికి సామాన్లు తొలగించుకోవాలని సూచించారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న ఓపెన్ స్థలంలో నిర్మాణాలు చేపట్టారని గందే మోహన్ హైకోర్టులో కేసు వేశారని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణలపై సర్వే చేశామన్నారు. అది ఆక్రమణ అని తెలియడం, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో తొలగించామని ఆయన పేర్కొన్నారు. ఇందులో టీపీఓ సుమలత, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# పురుగుల అన్నం ఎట్లా తినేది

## రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన విద్యార్థులు



**కౌటాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని కౌటల మండల కేంద్రం ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తూ విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి భోజనం ప్లేట్లతో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. పాఠశాల సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయింపు వల్ల ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు వచ్చేంత వరకు నిరసనను విరమించుకునేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. విద్యాధికారులు సర్దిచెప్పడంతో ఆందోళనను విరమించుకున్నారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

**దండేపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** దండేపల్లి మండల కేంద్రానికి చెందిన పొనకంటి కిషన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు.అతనిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకోసం అతనితో దండేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 1995-96 లో చదువుకున్న 10వ తరగతి బాల్యమిత్రులు రూ. 35000 ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు కుంచె కిషన్, భూమన్న, గడ్డం రామ్ చందర్, రాజు, రామ్మోహన్, రాజేందర్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**







**దండేపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, చింతపల్లి, తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ, మ్యాదరిపేట, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్ గ్రామాలకు దండేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరు వేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# పట్టపగలే దొంగల బీభత్సం

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దొంగలు చెలరేగిపోతున్నారు. కేవలం వారం రోజుల్లోనే మూడు చోరీలకు పాల్పడటం స్థానికంగా తీవ్ర భయాందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కాగజ్‌నగర్ పట్టణంలో పట్టపగలే ఒక వృద్ధురాలి మెడలో ఉన్న రెండు తులాల బంగారాన్ని అపహరించడం దొంగల బీభత్సానికి అద్దం పడుతోంది. తాజాగా.. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ పట్టణం, 14వ వార్డు, ద్వారకా నగర్‌లో ఈ దారుణం జరిగింది. చిలుక వీరమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఈ చోరీ జరిగింది. చిలుక వీరమ్మ కుమారుడు చిలుక తిరుపతి ఎస్.పి.ఎం పేపర్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తున్నారు. తిరుపతి పనికి వెళ్లిన సమయం చూసి, నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు నేరుగా ఇంట్లోకి చొరబడ్డారు. వారు మొదట చిలుక వీరమ్మ వద్దకు వెళ్లి, "మీ కుమారుడు పేపర్లు ఇవ్వమన్నాడు" అని నమ్మబలికారు. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత, ఆ యువకులు వీరమ్మ పై చేయి చేసుకుని దాడికి పాల్పడ్డారు. నిందితులు ముందుగా ఇంట్లోని బీరువాలన్నింటినీ జల్లెడ పట్టారు. అందులో ఏమీ దొరకకపోవడంతో, చివరికి వృద్ధురాలు వీరమ్మ మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. పట్టపగలే జరిగిన ఈ ఘటనతో ద్వారకా నగర్ వాసులు ఉలిక్కిపడ్డారు. చిలుక వీరమ్మ ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. నిందితుల ఆచూకీ కోసం వెంటనే వేలిముద్రలు సేకరించి, దీనిపై దర్యాప్తు మొదలు పెట్టారు. వారం రోజుల్లో వరుసగా చోరీలు జరుగుతుండటంతో, జిల్లా వ్యాప్తంగా ప్రజలు తమ భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సీసీఐ అధికారుల పనితీరుపై పత్తి రైతుల ఆగ్రహం

**ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారని రైతుల ఆవేదన**





**వాంకిడి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో సీసీఐ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక ప్రైవేటు వ్యాపారులతో సీసీఐ కుమ్మక్కై తేమ నిబంధనల పేరుతో రైతన్నలను దగా చేస్తున్నారు. వాంకిడి గాయిత్రి జిన్నింగ్ మిల్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రానికి శుక్రవారం ఖమాన్ గ్రామానికి చెందిన కొందరు రైతులు పత్తి అమ్మకానికి తీసుకొచ్చారు. జిన్నింగ్ మిల్‌లో పనిచేస్తున్న ఓ ప్రైవేటు వర్కర్ పత్తి తేమను పరిశీలించి 14 శాతం రావడంతో పత్తి కోనుగోలుకు నిరాకరించారు.. కానీ ప్రైవేటు వ్యాపారుల వాహనాలను మాత్రం పత్తి తేమ శాతం చూడకుండానే 8..9 శాతం తేమ వచ్చినా నమోదు చేసి.. జిన్నింగ్ మిల్లో పత్తి అన్లోడ్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతన్నకే తేమ నిబంధనాల.. వ్యాపారులకు వర్తించదా అని ప్రశ్నించారు. సీసీఐ ప్రైవేటు వ్యాపారులు రైతులను దోపిడీ చేస్తుంటే.. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల గిట్టుబాటు ధర లభించక తీవ్ర నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పత్తి కొనుగోలు సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి



**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
బీజేపీ వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాలలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ యంత్రాంగం గతంలో అరెస్టు చేయడంలో జాప్యం చేయడం కారణంగా నిందితులు అరెస్టు కాకుండా హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారని, ఆ స్టేపై బీజేపీ న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో శుక్రవారం స్టే వెకేట్ చేసిందన్నారు. మధుకర్ మరణానికి కారణమైన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడానికి మార్గం సుగమం అయిందని, కనీసం ఇప్పుడైనా పోలీసులు వారిని అరెస్టు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. గతంలో నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చిన బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ అదే నిందితులతో అధికారిక కార్యక్రమాలు చేపడుతున్నారని, చాప పిల్లల పంపిణీ, చీరల పంపిణీ కార్యక్రమం లాంటి అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిందితులకు బాసటగా నిలుస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా నిందితులను శిక్షించడానికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పునరావాస దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. అర్హులైన వారికి పింఛన్లు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాల సత్యనారాయణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మాత శిశు మరణాలను అరికట్టాలి





### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మాత శిశు మరణాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్యుల సూచనల మేంకు బీపీ, షుగర్, రక్త, స్కానింగ్, ఇతర వైద్య పరీక్షలను సమయానుసారంగా నిర్వహించాలన్నారు. గర్భిణి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. మాత శిశు మరణాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, హై రిస్క్ కేసులను గుర్తించి మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించాలన్నారు. వైద్యుల సూచనల మేరకు బీపీ, షుగర్, రక్త, ఆఏంసి స్కానింగ్, ఇతర వైద్య పరీక్షలను సమయానుసారంగా నిర్వహించాలని, గర్భిణి, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం ఆశాలు, ఏఎన్ఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. రిమ్స్, బోథ్, ఉట్నూర్ ఆసుపత్రుల్లో అనీమియా రోగుల సౌకర్యార్థం ఎఫ్‌సీఎం ఇంజక్షన్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని గ్రామాల రోడ్లు బాగా లేవని అంబులెన్స్ సిబ్బంది, ఆశాలు తెలియజేయగా రోడ్డుకు సంబంధించిన మరమ్మతులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డెలివరీ అనంతరం కుటుంబ నియంత్రణ చికిత్సపై అవగాహన కల్పించి, నిర్వహించాలనీ అన్నారు. మరణించిన రోగుల ఆరోగ్య పరిస్థితిపై వారి కుటుంబ సభ్యులు వైద్యుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వైద్యులు, ఎఎన్ఎం, ఆశాలు, 108 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్ దుకాణంలో చోరీ

### 3.5క్వింటాళ్ల కాపర్ తీగలు మాయం

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో గల ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ వర్క్ షాప్‌లో అర్ధ రాత్రి దొంగతనం జరిగింది. ఉదయం విధులకు వచ్చిన కార్మికులు, కాంట్రాక్టర్ జాదవ్ జగన్ లు షెటర్ కొద్దిగా లేచి ఉండడాన్ని గమనించారు. పూర్తిగా షెటర్ తీసీ చూసే సరికి దొంగతనం జరిగినట్టు భావించి పోలీసులకు సమచారం అందించారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, ఎస్సై అశోక్, క్లూస్ టీంతో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. ముందుగా సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఇక్కడ అధారాలను క్లూస్ టీం సభ్యులు సేకరించారు. కాగా ఎస్ఈ శేషరావు ఘటన స్థలాన్ని పరిశీలించి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కాంట్రాక్టర్ జాదవ్ జగన్ మాట్లాడుతూ.. దాదాపు రూ.4 లక్షల విలువల గల కాపర్‌ను దొంగలు తస్కరించారని తెలిపారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసే సరికి కాపర్ లేదన్నారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన తండాల్లో పోలీసుల దాడులు

### మహారాష్ట్ర దేశీదారు పట్టివేత



**కుభీర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని మార్లగొండ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం నందపహాడ్‌పై శుక్రవారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిలువ ఉంచిన మహారాష్ట్ర మద్యం (దేశీ దారు) పట్టుకున్నట్లు కుభీర్ ఎస్సై ఏ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో 171 దేశీదారు సీసాలు పట్టుకుని స్వాధీన పర్చుకున్నట్లు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి మద్యం, నగదు స్టాక్ చేయరాదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, చంద్రశేఖర్, నారాయణ పాల్గొన్నారు.



## పూలే స్ఫూర్తితో చైతన్యం తీసుకురావాలి

**జన్నారం, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జన్నారంలో మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనవర్గాలకు అవగాహన, చైతన్యం కల్పించిన మహనీయుడు పూలే అని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్



ఆడెపు లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ జన్నారం మండలం ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఫజల్ ఖాన్, బొడ్డు రామన్న, రాజన్న, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా అధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష పోటీలు స్థానిక జేవీఎన్ఆర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పరీక్ష పేపర్లను పాఠశాల ప్రిన్సిపాల్ మణి కుమారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ వినోద్ కుమార్, విడుదల చేసి పరీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ పరీక్షలు భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలను ఎదుర్కోవటంలో తార్కిక, హేతుబద్ధమైన అవగాహన కలుగ జేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరయిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజపల్లి నర్సయ్య మాట్లాడుతూ సైన్స్ అనేది సత్యం అని సైన్స్ ను సైన్స్ లానే చదివి అర్థం చేసుకోవాలని, సైన్స్ ను బట్టి పెట్టడం వలన లేదా కథలా చదవటం వలన సత్యాన్ని గ్రహించక విద్యావంతులు కూడా మూఢ నమ్మకాలు నమ్మి ధన, ఆరోగ్య పరంగా నష్ట పోవడం జరుగుతుందని తెలిపారు.మొత్తం 19 మండలాల నుంచి 42 జట్లు పరీక్షలో పాల్గొన్నాయి. అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ తెలుగు మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధనిక,మధులత, నంద కుమార్, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దివాకర్ పూర్ నిఖిల్ రాజ్, సుజలా, సుమిత్, రెసిడెన్షియల్ కెజిబివి ముధోల్ గీతాంజలి, అఖిల, ఐశ్వర్య, ప్రైవేట్ విన్నర్స్ హైస్కూల్ నిర్మల్ రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు.



## పకడ్బందీగా నామినేషన్లు స్వీకరించాలి

### అదనపు కలెక్టర్ రాజేశ్వర్

**నార్నూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా నామినేషన్లు స్వీకరించాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాన్ని ఎన్నికల పరిశీలన జిల్లా అధికారి వెంకన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల నుంచి తీసుకునే నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఏవైనా అనుమానాలుంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లారావ్, సూపరింటెండెంట్ రాథోడ్ గంగాసింగ్ ఉన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కౌటాల మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో గోయినే శంకర్, గొంగ్లే రాజు అనే ఇండ్లల్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడి చేసి సోదాలు నిర్వహించగా 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయి. బియ్యం సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ పేర్కొన్నారు.





## పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం జిల్లా విద్యా శాఖ అధికారి దర్శనం భోజన్న ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇదిగా ఉన్నత పాఠశాలతో పాటు వివిధ పాఠశాలలను తణుకుచేసి పదవ తరగతి విద్యార్థులకు మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు సూచించారు పాఠశాల సౌకర్యాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్టీయుటిఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఎస్టీయుటిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేంద్ర ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల గజేందర్‌ను ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు అభినందించారు.


## జోగురామన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్, సాత్నాల, భోరజ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గిమ్మ గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి అయిండ్ల శరత్ కుమార్, మాంగుర్ల గ్రామానికి చెందిన విలాస్, వాన్వాట్ గ్రామానికి చెందిన కుమార స్వామి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో జరిగి ఏ అభివృద్ధి పనులైన కేంద్రానికి సంబంధించిన నిధులతోనే చేపట్టడం జరుగుతుందని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి రూ. 25లక్షలను తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గం లోని జైనథ్, బేల, బోరజ్ మండలాల్లో వేరువేరుగా పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తనను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించాలని, ఇప్పుడు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# ఉట్నూర్‌లో వేడెక్కిన రాజకీయం

**ఉట్నూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతలో సర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్ల స్వీకరణ రెండో జోరుగా కొనసాగింది. రెండేళ్లుగా పంచాయతీ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు తమ అదృష్టాలను పరీక్షించేందుకు పోటీలకు సిద్ధమై నామినేషన్లను వేస్తున్నారు. మొదటి విడతలో నామినేషన్ల ప్రక్రియ నేడు సాయంత్రంలోగా ముగియనుంది. ఆదిలాబాద్ జిల్లాలో మొదటిలో విడతలో ఏజెన్సీ మండలాలైన ఉట్నూర్ లో 38 పంచాయతీలకు 48 నామినేషన్లు, ఇంద్రవెల్లిలో 28 పంచాయతీలకు 53, నార్నూర్ లో 23 పంచాయతీలకు 35, గాదిగూడలో 25 పంచాయతీలకు 22లో నామినేషన్లు దాఖలయ్యాయి. సిరికొండలో 19 పంచా యతీలకు, ఇచ్చోడలో 33 పంచాయతీలకు శుక్రవారం క్లస్టర్ల వారిగా పోటీపడే అభ్యర్థులు నామినేషన్లు అధికారులకు అందజేశారు. అదే విధంగా ఆసిఫాబాద్ జిల్లాలో 114 జీపీలు, 944 వార్డులకు, మంచిర్యాలలో 90 జీపీలకు, 816 వార్డులు, నిర్మల్ లోని 136 జీపీలకు, 1072 వార్డులకు మొదటి విడతలో నామినేషన్లు నేటితో ముగియనున్నాయి.

**ఈసారి ఉట్నూర్‌లో ఎన్నికలు..**
పంచాయతీ ఎన్నికల్లో గత కొన్నేళ్లుగా ఉట్నూర్ మేజర్ పంచాయతీలో ఎన్నికలు జరగలేదు. సుమారు 6 ఏళ్ల పాటుగా మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక పాలనలో సాగింది. 2025లో సర్పంచ్ ఎన్నికలు ప్రకటించడంతో ఉట్నూర్ లో పెద్ద పంచాయతీలో ఎన్నికలు మొదటి విడతలో జరగడంతో ఆశవాహులు పోటీ చేసేందుకు నామినేషన్లను వేస్తున్నారు. 2014లో పంచాయతీ ఎన్నికలు ఉట్నూర్ మేజర్ పంచాయతీకి ఎన్నికలు జరిగినప్పటికీ 2019లో ఉట్నూర్ పంచాయతీలో ఎన్నికలు జరగలేదు. ఉట్నూర్ మేజర్ పంచాయతీని మున్సిపల్‌గా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. మున్సిపల్‌గా అప్ గ్రేడ్‌ను గిరిజన సంఘాలు, గిరిజనలు వ్యతిరేకించడంతో మున్సిపల్ అప్ గ్రూడ్ నిర్ణయాన్ని రద్దు చేసి ఈ మేజర్ పంచాయతీగా తేల్చింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఉట్నూర్ మేజర్ పంచాయతీ ప్రత్యేక పాలనలో కొనసాగింది.

**వేడెక్కిన రాజకీయం..**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడతలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగుతుంది. దీంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. వార్డుల నుండి సర్పంచ్ వరకు పోటీ చేసేందుకు రిజర్వేషన్ల ప్రకారం నామినేషన్లను వేస్తున్నారు. పోటీలకు దిగే అభ్యర్థులు ప్రధాన పార్టీల అండదండాల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ముఖ్యనేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎలాగైన సర్పంచ్ పదవుల్లో ఉండే విధంగా గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు.



# విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్ : అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. నస్పూర్ పట్టణం సీసీసీ లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు శుక్ర వారం ముగిసాయి. ఆయా విభాగాల్లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు లు ఆకట్టుకున్నాయి. ఇన్స్‌పైర్ విభాగంలో 11 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి, బాల వైజ్ఞానిక ప్రదర్శనలో 28 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యాయి. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందుకున్నారు. టీచర్ టీఎల్ఎం విభాగంలో ఇద్దరు ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, మహేష్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు. ముగింపు సమావేశానికి ముఖ్య అధితిగా హాజరైన జిల్లా



అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆయా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు కూడా విద్యాభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించడంతో విద్యాలయాల్లో సౌకర్యాలు మెరుగు పడ్డాయన్నారు. విద్యార్థులు అయా రంగాల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. అం తకు ముందుగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ముగింపు సమావేశంలో డీఈవో యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజా గోపాల్, ఎంఈవో పద్మజా, ప్రైవేట్ పాఠశాల నిర్వహకులు సతీష్ రెడ్డి, సిద్దయ్య, రాజేం ద్రపాణి, రామ కృష్ణరెడ్డి, రామకృష్ణ, ఉపేందర్, దేవన్న పాల్గొన్నారు.



## బెల్లంపల్లి ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గం

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం ఈ ఎన్నికను నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ గౌస్ భాయ్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఫైన్ కోశాధికారిగా మేడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్ షేక్ బాబా, సహాయ కార్యదర్శిగా గోపి, న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ లను ఏకగ్రీయంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ... ఫ్రూట్ పర్చెంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రోడ్డు విస్తరణలో షాపులు తోపుడు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగిన స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని కోరారు. తన నియామకానికి, నూతన కమిటీని ఏకగ్రీవ కోసం కృషి చేసిన ప్రతి సభ్యులకి గౌస్ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన యువతికి కుల పెద్దల వేధింపులు

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కులాంతర వివాహం చేసుకున్న ఓ గిరిజన యువతిని కుల పెద్దల వేధింపులకు గురి చేస్తున్నారని కెరమెరి మండలంలోని ఇందాపూర్ గ్రామానికి చెందిన వాద్రె గజానంద్ ఆరోపించారు. శుక్రవారం ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కెరమెరి మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన గిరిజన యువతి ఆత్రం పోతుబాయిని 13.5.2025 లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో 15 రోజుల తర్వాత కుల పెద్దలు కులం తక్కువ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని చెప్పి వరుస పంచాయతీలు పెట్టి తనను దూషిస్తూ తీవ్రంగా అవమానించడంతో పాటు బాణామతి చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ..! రెండు ఊరిలో శాంతి పూజలు, ఊరిలో పూజల కోసం అయ్యే ఖర్చు భరించాలని గ్రామ పెద్ద ఒత్తిడి చేశారని ఆరోపించారు. వారి వేధింపులు భరించలేక వేరే చోట తలదాచుకుంటున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. కుల పెద్దలపై చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.





## ప్రభుత్వ హామీతో రైతు ఆమరణ దీక్ష విరమణ

**ముథోల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండల కేంద్రంలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన సోయ పంటను ప్రభుత్వం పాపాస్ చేయడానికి నిరసిస్తూ ఉండల మండల కేంద్రానికి చెందిన రైతు దత్తు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శుక్రవారం నిమ్మరసం అందించి విరమింపచేశారు . మూడు రోజులుగా రైతుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో ఉదయం వైద్యులు రైతు ఆరోగ్యాన్ని పరీక్షించి ప్రభుత్వ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్లో వివరించి రైతులకు న్యా యం చేయాలని విజ్ఞప్తి చేయంగా వారు అనుకూలంగా స్పందించడంతో దీక్ష విరమింప చేశారు. రైతు దీక్షకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇతర పార్టీల నేతలు సం ఘీభావం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుచ్చన్న మహేందర్ అశోక్ రెడ్డి వెంకటేష్ తదితరులున్నారు.

# స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

**బేల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున యాభై వేల రూపాయల కంటే అధికంగా ఉంటే అలాంటి డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని బేల మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ రావ్ అన్నారు. బేల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక మండల అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులతో స్థానిక ఎన్నికల పైన సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు అయిన సందర్భంగా మండలంలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించడం, ఎన్నికల నియమావళి గురించి సూచించారు. మండలంలోని బేల, చప్రాల, దహెగావ్, సదల్ పూర్, సాంగిడి, సిర్సన్న, ఆరు క్లస్టర్ పరిధిలో ఆయా గ్రామాల అభ్యర్థులు నామినేషన్ వేయడానికి వెసులుబాటు కల్పించారు. ముందస్తుగానే ఏక గ్రీవంగా తీర్మానం చేయడం చల్లదన్నారు. ఖచ్చితంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేయాల్సిందేనని పేర్కొన్నారు.



## జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ పోటీల్లో విద్యాభారతి విద్యార్థుల ప్రతిభ

**తాండూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ పోటీల్లో విద్యాభారతి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రతిభను చాటారు. నీటిని పొదుపు చేయడం ఎలా అనే అంశంపై నిర్వహించిన పోటీలో జూనియర్ విభాగంలో వినయ్ అనే విద్యార్థి ఉత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయిలో మొదటిస్థానం సాధించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం ఎలాఅనే అంశంపై నిర్వహించిన పోటీలో సీనియర్ విభాగంలో ఈ శాన్వీలక్ష్మి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**తాండూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు నామినేషన్, పోలింగ్ కేంద్రాలను సీఐ దేవయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై కిరణ్ కుమార్, సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. 15 గ్రామపంచాయతీ పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నామినేషన్, పోలింగ్ కేంద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచ నలు చేశారు. ఎన్నికల నియమావళి సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ నుంచి పోలింగ్ ఫలితాలు ముగిసేంతవరకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఓటర్లు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

### డీసీసీ అధ్యక్షురాలు సుగుణ



**కెరమెరి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను ఇతర ప్రాంత వాసి అని కొందరు పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తాను ఈ ప్రాంతంలోనే సిర్పూర్(యూ) మండలంలో పుట్టి పెరిగి అక్కడ, ఇక్కడ ఉద్యోగం చేశానని గుర్తు చేశారు. ఈ ప్రాంత వాసితోనే వివాహం జరిగిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల విజయానికి వర్గవిభేదాలు, కులానికి తావు లేకుండా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, నాయకులు శంకర్‌నాయక్, కుసుమ్‌రావు, ఎల్లప్ప, రజాక్, సుజాయిద్, మారుతి, గిడ్డప్ప తదితరులు పాల్గొన్నారు. జైనూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అధ్వర్యంలో మండలంలోని పారా, పొచలొద్ది, సుకుడ్‌పెల్లి, కొండాపటార్ తదితర గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొచలొద్ది మాజీ సర్పంచ్ మడావి మనోహర్, నగేష్ పటేల్ (పారా), లంకేష్, సోయం పైకు, కురం లక్ష్మణ్, కురం భుజంగ్‌రావ్, మడావి శ్రీ కాంత్, ఆత్రం కన్ను, మేస్రాం మారు,షేక్ మాజర్, సయద్ జుబెర్, సయద్ ఆజర్, అర్షద్ ఖాన్, సయద్ వసీం, ,సయద్ ఉస్మాన్, షేక్ ఇస్మాయిల్, సల్మాన్ ఖాన్, రహీం, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండలఅధ్యక్షులు అబ్దుల్ ముకీద్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



### ఎన్నికల సందర్భంగా ప్రతీ
## వాహనాన్ని తనిఖీ చేయాలి

**తాండూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమంగా రవాణా చేయకుండా కట్టడి చేయాలని తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న అన్నారు. మండలంలోని రేపల్లెవాడ వద్ద గల మంచిర్యాల ఆసిఫాబాద్ అంతర్ జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టును ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, డబ్బు రవాణాపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఇన్‌స్పైర్ సైన్స్ ఫేర్‌లో
## స్కౌట్స్ అండ్ గైడ్స్



**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని ఆక్స్ ఫర్డ్ హై స్కూల్ లో ఈ నెల 26 నుంచి 28 వరకు నిర్వహించిన ఇన్‌స్పైర్ సైన్స్ ఫేర్‌లో మంచిర్యాల చుక్కా రామయ్య పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలందించి అందరి మన్ననలు పొందారు. వెయ్యికి పైగా ఎగ్జిబిట్లు, మూడు వేల మంది విద్యార్థులు, 500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ సైన్స్ ఫేర్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవా భావాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తరగతి గదుల్లోకి వెళ్లి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించేలా మార్గ నిర్దేశం చేయడం, ఆహారం అందించడం, తదితరాలతో సేవ, క్రమశిక్షణ, వినయం అంటే ఏంటో నిరూపించారు. మన స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసిన సేవా కార్యక్రమంపై విద్యార్థులతో పాటు పాఠశాల కరస్పాండెంటు దుర్గా ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్యలు అభినందించారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత రక్తదాన శిబిరం

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా రక్తాన్ని అందించేందుకు శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుమిత్ జన్మదిన పురస్కరించుకుని ఈ రక్త శిబిరాన్ని ఏర్పాటు చేయగా పలువురు రక్తం దానం చేసినట్లు బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మన్సూర్ లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## కొండగట్టుకు పాదయాత్ర

**లక్షెట్టిపేట, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మంచిర్యాల నుంచి జగిత్యాల జిల్లా కొండగట్టుకు శుక్రవారం పాదయాత్ర ప్రారంభించారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల గ్రామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో జగన్ ను లక్షెట్టిపేట కోర్టు న్యాయవాదులు స్వాగతించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుంచి కోర్టుకు శాశ్వత బిల్డింగ్ లేక పోవడంతో న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలో కోర్టుకు శాశ్వత బిల్డింగ్ నిర్మాణం జరిగితే తాను కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కులను తీర్చడానికి ఈ పాదయాత్ర ప్రారంభించానన్నారు. జగన్ ను సన్మానించిన వారిలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు వొజ్జల నళిని కాంత్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గోవిందరావు, వ్యాపారస్తులు పల్లెర్ల శ్రీనివాస్, దయాసాగర్ తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ఖానాపూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కంటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కంటి చూపును కాపాడుకొనే దిశగా అవగాహన కలిగి వుండాలని చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్, చైర్మన్, కంటి వైద్య సహాయకులు ఏసుదాస్ రెడ్డిమల్ల సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామంలో వృద్ధాప్య, వితంతు, బీడీ కార్మిక, పెన్షన్ దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు సెల్ ఫోన్ స్క్రీన్ ,టీవీ,లు చూడటం పరిపాటిగా మారిందని, దీనివల్ల కంటి చూపు మీద భారం పడి కన్ను బలహీనతకు గురి కావడం జరుగుతుందని,దీంతో ప్రజలు ఆర్థిక,ఆరోగ్య నష్టాల బారిన పడే ప్రమాదం వుంటుంది. అలా కాకుండా తమ కంటి సంరక్షణ తమ చేతుల్లోనే ఉందని, తగు ఆహార అలవాట్లు కనీస జాగ్రత్తలు తీసుకుంటే కంటి చూపును జీవితకాలం కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ మేరకు పలు ఆరోగ్య సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు, గ్రామస్తులు పలువురు ఉన్నారు.






# పంచాయతీ ఎన్నికల్లో సొంత ఎజెండాకే సై

■ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ■ పార్టీలు బలపర్చినా అన్ని వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నం
■ ఇతర పార్టీల నేతలతో లోపాయికారి ఒప్పందాలు ■ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఆశావహులు ■ తప్పని మద్యం తిప్పలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



**గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు అభ్యర్థులు అన్నివర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు సొంత ఎజెండాను అమలు చేస్తున్నారు. ఏ పార్టీ మద్దతు పలికినా పార్టీ ఎజెండాను పక్కన పెట్టి సొంత ఎజెండాతో ముందుకు వెళుతున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ఇతర పార్టీలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటున్నారు. అన్ని వర్గాల మద్దతుతో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ పార్టీలు తమ అభ్యర్థులను పోటీలో నెలబెడుతున్నాయి. ఒక పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకుసాగుతున్నారు. తాము సర్పంచ్‌గా ఎన్నికయితే గ్రామానికి ఏం చేస్తారో హామీ ఇస్తున్నారు. నామినేషన్లకు శనివారమే చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీ కసరత్తు చేస్తున్నారు. మరో వైపు భారీగా ఖర్చు చేసేందుకు సైతం వెనకాడడం లేదు. మైనర్ పంచాయతీల్లో రూ.10లక్షల వరకు, మేజర్ గ్రామపంచాయతీల్లో రూ.50లక్షల వరకు ఖర్చు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో మద్యం పంపిణీ పాత్ర కీలకం కావడంతో ముందస్తుగానే మద్యం నిల్వలు డంప్ చేసుకుం టున్నట్లు సమాచారం. ఎలాగే ఎన్నికల్లో గెలిచేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు సొంత ఎజెండాకే సై అంటున్నారు. పార్టీలు మద్దతు ఇచ్చినా ఎవరికి వారే నామినేషన్లు వేస్తున్నారు. గ్రామాల్లోని మెజార్టీ వర్గాలను కూడగట్టుకొని ప్రచారానికి సిద్ధమవుతున్నారు. పార్టీల ఎజెండాను పక్కనబెట్టి గ్రామస్థాయిలో సొంత ఎజెండాను ముందుకు తీసుకువెళ్తున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు లోపాయికారిగా ఇతర పార్టీల నేతలతో ఒప్పందం చేసుకుంటున్నారు. అన్ని వర్గాల మద్దతును కూడగదుతూ ప్రచారానికి సిద్ధమవుతున్నారు. రెండు మూడు విడతల్లో నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్న నేతలు కూడా తమ ఎజెండాను చెక్ చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ కన్నా సర్పంచ్ పదవే మిన్నగా భావిస్తూ పోటీ పడుతున్నారు. సర్పంచ్‌గా గెలిచేందుకు నామినేషన్ వేయకముందు నుంచే భారీగా ఖర్చు చేస్తున్నారు.

**నామినేషన్ల దాఖలు..**

ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. మొదటి విడత నోటిఫికేషన్ విడుదల కాగా వార్డులు, సర్పంచ్‌ల కోసం నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ తమ అభ్యర్థులను నిలబెడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గ్రామాల్లో మాత్రం వాతావరణం భిన్నంగా ఉంది. ప్రధానంగా సర్పంచ్ పదవులకు పోటీ పడుతున్న వారు తమ సొంత ఎజెండాను ముందుకు తెస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలను కలుస్తున్నారు. పార్టీలకు అతీతంగా గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాము ఏ పార్టీలో ఉన్నా సర్పంచ్‌గా ఎంపికైతే అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు.

**గెలుపే లక్ష్యంగా ముందుకు..**

గెలుపునకు ప్రతీ ఓటు కూడా కీలకం కావడం, ఒక పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకుసాగుతున్నారు. తాము సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామానికి చేస్తారో హామీ ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మొదటి విడత నామినేషన్లకు శనివారమే చివరి రోజు కావడంతో ఈ గ్రామాల పరిధిలో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు మాత్రం భారీ కసరత్తును చేస్తున్నారు. తమ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజికవర్గాల వారిని కలుస్తూ మద్దతును కూడగడుతున్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరగడం, పార్టీ గుర్తు లేకపోవడం వారికి కలిసి వస్తుంది. అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూనే ప్రచారంకు సిద్ధం అవుతున్నారు.

**భారీగా ఖర్చుపెడుతున్న అభ్యర్థులు..**

ఈ ఎన్నికల్లో గెలుపు కీలకం కావడంతో అభ్యర్థులు భారీగానే ఖర్చు చేస్తున్నారు. మైనర్ గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులు రూ.10లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు సిద్ధపడగా, మేజర్ గ్రామ పంచాయతీల్లో రూ.20లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు ఏర్పాట్లను చేసుకున్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుంచే ఖర్చు పెడుతున్నారు. ఎన్నికల్లో అభ్యర్థి వెంట ప్రచారానికి వచ్చే వారితో పాటు మద్దతు ఇచ్చేవారికి కూడా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. తమకు మద్దతుగా వార్డు మెంబర్లను కూడా నిలబెట్టుకుంటూ గెలిపించేందుకు కొంత మొత్తంలో ఖర్చు చేస్తున్నారు.

**కీలకంగా మారిన మద్యం..**

ఈ ఎన్నికల్లో అభ్యర్థులకు మద్యమే కీలకంగా మారింది. పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఖర్చులు 30నుంచి40 శాతం మద్యానికే ఖర్చు పెట్టే పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీల పరిధిలో నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు ముందుగానే మద్యం నిల్వలను పెట్టుకుంటున్నారు. 13 రోజుల పాటు ప్రచారం చేయవల్సి ఉండడంతో తమతో తిరిగే మద్దతు దారులకు మద్యం అందజేసేందుకు నిల్వలు చేసుకుంటున్నారు. ఒకేసారి అభ్యర్థులు మద్యం ఆర్డర్ ఇవ్వడంతో క్వాటర్ బాటిళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మద్యం వ్యాపా రులు ఈ నెల 30 వరకే అవకాశం ఉండటంతో ఎక్కువ నిల్వలు తెప్పించి పోటీ చేసే వారికి అందిస్తున్నారు. కొత్తగా లైసెన్సులు వచ్చిన వారికి డిసెంబర్ 1 నుంచి అమ్ముకునే అవకాశం ఉండడంతో వారు అదే రీతిలో ముందస్తుగానే నిల్వలు తెచ్చి ఉంచుకునే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రతీ ఓటు కీలకమైనట్లే మద్యం కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా మారింది. ఎంత చిన్న అభ్యర్థి అయినా మద్యం పంపిణీ తప్పని పరిస్థితులుగా మారడంతో కొనుగోళ్లను చేస్తున్నారు.

# నామినేషన్ల ప్రక్రియలో పొరపాట్లు జరుగనివ్వొద్దు


■ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి
■ నామినేషన్ ప్రక్రియలో కచ్చితంగా నిబంధనలు పాటించాలి
■ పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కెరమెరి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నామినేషన్ల ప్రక్రియలో పొరపాట్లు జరుగనివ్వొద్దని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ దీపక్ తివారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం కేస్లాగూడ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇళ్ల పనులను నాణ్యతగా చేపట్టాలని సూచిచారు. ఆయన వెంట ఎంపీడీవో సురేష్ కుమార్, ఎంపీవో సాయిరాంగౌడ్, కార్యదర్శి గణేశ్ పాల్గొన్నారు. లింగాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు ఏడు నామినేషన్లు ధాఖలు చేశారు. రెండో రోజు శుక్రవారం మూడు క్లస్టర్లలో కలిపి సర్పంచ్ స్థానాలకు 20 మంది నామినేషన్లు వేశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం నామినేషన్ క్లస్టర్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పట్నాపూర్, మాని జండా గూడ, పవర్ గూడ తదితర గ్రామ పంచాయతీల నుంచి సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.



మండల వ్యాప్తంగా ఆరు క్లస్టర్లలో వార్డు స్థానాలకు 32 మంది, సర్పంచ్ స్థానాలకు 30 మంది నామినేషన్లు వేశారని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి తెలిపారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని స్థానిక సంస్థలు ఎన్నికల నమినేషన్ క్లస్టర్ కేంద్రాని శుక్రవారం అదసపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ తీరును అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. మండలంలోని మొత్తం 15 గ్రామ పంచాయతీలకుగానూ శుక్రవారం 14 మంది సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేశారని అధికారులు తెలిపారు.

# దారి పొడవునా దాచింది కథలే..




సీతారాముల వనవాసానికి సాక్ష్యమైన అడవి ఓ ప్రేమ జంటకు అమ్మలా ఎలా తోడై నిలిచిందో తెలియాలంటే 'మోగ్లీ 2025' చూడాల్సిందే. రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటించిన చిత్రమిది. సందీప్‌రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వప్రసాద్, కృతిప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. ఇందులోని వనవాసం పాటని గురువారం విడుదల చేశారు. కాలభైరవ స్వరాలు సమకూరుస్తూ, సోని కోమండూరితో కలిసి ఆలపించారు. కల్యాణ్ చక్రవర్తి రచించారు. 'ఆ సీతారామ వనవాసాన్ని చూసిన అడవే మనదే... ఆ అంతటి ప్రేమే వస్తానంటే ఖాళీ లేదని అనదే... దారి పొడవునా తానే దాచింది కథలే... మాటలాడకా మనకే చెబుతుంది బదులే...' అంటూ మొదలయ్యే ఈ పాట శక్తిమంతంగా సాగుతుంది. రామాయణంతో ముడి పెడుతూ, అడవిలో ఒక ప్రేమజంటకు ఎదురైన సంఘర్షణని ఆవిష్కరిస్తూ సాగే ఈ పాట కథలో భాగంగా వస్తుందని, చిత్రానికి ప్రధాన బలమని సినీ వర్గాలు చెప్పాయి.



# చాట్ జీపీటీ.. ఎవరీ బ్యూటీ..

నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తున్న 'అనగనగా ఒక రాజు' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మారి దర్శకత్వంలో సితార ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న థియేటర్లలో విడుదల చేసే సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. సినిమా ప్రమోషన్‌లో భాగంగా తాజాగా 'భీమవరం బల్మా' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటలో "చాట్ జీపీటీ.. ఎవరీ బ్యూటీ" అనే క్యాచీ లిరిక్స్ ఉన్నాయి. పాటకు సంగీతం మిక్కీ జే. మేయర్ సమకూర్చగా, నవీన్ పొలిశెట్టి స్వయంగా పాటను పాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రబోస్ ఈ పాటకు లిరిక్స్ రాశారు. లిరికల్ వీడియోలో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరించారు. పాటలో వారి కెమిస్ట్రీ కూడా బాగుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాట, వీడియోపై మంచి స్పందన వస్తోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు సినిమాపై పెద్ద అంచనాలు పెట్టుకున్నారు. సినిమా కథ, యాక్షన్, కామెడీ, రొమాన్స్ అన్నీ కలిపి సంక్రాంతి హిట్ కొట్టాలనే లక్ష్యంతో రూపొందుతోంది. నవీన్, మీనాక్షి మధ్య జోడీ మంచి ఎనర్జీ, స్టెప్పులు, డ్యాన్స్‌ తో వినోదాన్ని పెంచుతుందని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాకు మారి దర్శకుడిగా దర్శకత్వం వహించడం, సితార ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్, పాటలు అన్నీ కలిపి 'అనగనగా ఒక రాజు' 2026 సంక్రాంతికి ప్రేక్షకులను థియేటర్లలో అలరించనుంది. ప్రేక్షకులు ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్, లిరికల్ వీడియో చూసి సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా సినిమా హిట్టు ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా, 'అనగనగా ఒక రాజు' సినిమాలో మాస్ ఎంటర్టైన్‌మెంట్, డ్యాన్స్, మ్యూజిక్, హీరో–హీరోయిన్ కెమిస్ట్రీ అన్నీ కలిపి ఒక సంక్రాంతి స్పెషల్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# శివను 36ఏళ్ల నాటి సినిమా అనుకోరు



అగ్రహీరో నాగార్జున కెరీర్‌లో కల్ట్ క్లాసిక్ హిట్‌గా నిలిచిపోయిన చిత్రాలు 'శివ', 'గీతాంజలి'. ఇప్పుడీ విజయవంతమైన సినిమాల్ని గోవా వేదికగా ఘనంగా జరుగుతోన్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున హాజరయ్యారు. ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఈ చిత్రాల్ని చూడటానికి వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు. నాకు ఈ రెండూ చాలా ప్రత్యేకం. 'శివ' చిత్రం 80ల కాలం చివర్లో సినిమాలు తీసే విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని నేను గర్వంగా చెప్పగలను. మీరు కూడా దీన్ని చూసినప్పుడు 36ఏళ్ల నాటి సినిమా ఇదని అనుకోరు. ఈ విషయంలో మీకు నేను హామీ ఇస్తున్నా. నటన, పాటలు.. ఇలా ఏ విధంగానూ దీన్ని చూసినప్పుడు మీరు ఈతరం సినిమాలాగే అనుభూతి చెందుతార"ని చెప్పారు. దీంతో పాటు యువతను విశేషంగా ఆకట్టుకున్న 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రాన్ని ఇండియన్ పనోరమా ఉత్తమ డెబ్యూ డైరెక్టర్ విభాగంలో ప్రదర్శించారు. ఈ వేడుకలో నిహారిక కొణిదెలతో పాటు చిత్రబృందం పాల్గొని సందడి చేసింది.



ఎవరికైనా ఒక టైమ్ రావాలి. అలాంటి టైమ్ కలిసొచ్చింది భాగ్యశ్రీకి. కేవలం గ్లామరస్ పాత్రల్లోనే కాదు, నటించేందుకు అవకాశం ఉన్న పాత్రలు ఆఫర్ చేస్తే, తాను కూడా తగ్గేదేలే అని ఇటీవల నిరూపిస్తోంది. ఇంతకుముందు దుల్కర్ సల్మాన్ కాంత సినిమాలో అద్భుత అభినయంతో ఆకట్టుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు రామ్ సరసన నటించిన ఆంధ్రా కింగ్ తాలూకాలోను తనదైన అద్భుత ప్రదర్శనతో రక్తి కట్టించింది. భాగ్యశ్రీ బోర్సే 'గ్లామర్ డాళ్' ఇమేజ్ నుంచి పూర్తిగా బయటికి వచ్చినట్లే. 'కాంత'లో అదరగొట్టిన ఆమె.. 'ఆంధ్ర కింగ్ తాలూకా'లోనూ ఆకట్టుకుంది అంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. అందంతో పాటు అభినయంతోనూ భాగ్యశ్రీ మెప్పించింది. సినిమాలోని కీలక సన్నివేశాలలో తన అభినయానికి క్రిటిక్స్ మంచి మార్కులే వేసారు. ముఖ్యంగా భాగ్యశ్రీ గ్లామర్ డాళ్ అనుకుంటే, తనలోని నటిని ఈ సినిమాలో చూడొచ్చు! అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. రామ్ ఇంతకుముందు ప్రీరిలీజ్ వేదికపై భాగ్య శ్రీ గురించి అంత ఎమోషనల్ గా ఎందుకు మాట్లాడాడో ఈ సినిమా చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది. భాగ్యశ్రీ ఇంత గ్లామర్ డాళ్ లా ఉంది.. కానీ ఆడిషన్స్ లో తన అభినయం చూసి వెంటనే ఓకే చేసామని రామ్ చెప్పారు. దానికి తగ్గట్టే భాగ్యశ్రీ సినిమా ఆద్యంతం నటిగా రాణించింది. ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రానికి క్రిటిక్స్ యునానిమస్ గా అద్భుతమైన రేటింగులు ఇచ్చి ప్రోత్సహించారు. ఇప్పుడు కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా లాంటి విజయాలతో భాగ్యశ్రీ రేంజ్ అమాంతం పెరగనుంది. పారితోషికాన్ని చుక్కల్లోకి తీసుకెళ్లే కథానాయికల జాబితాలో భాగ్యశ్రీ కూడా చేరిపోనుంది. ఈ రెండు విజయాలతో భాగ్యశ్రీ ఫోటోషూట్ల పరంగాను దూకుడును ప్రదర్శిస్తోంది. తాజా ఫోటోషూట్ లో ఈ ముగ్ధమనోహరి అందచందాలు మరో లెవల్ లో ఎలివేట్ అయ్యాయి. సింపుల్ డిజైనర్ డ్రెస్ లో భాగ్యశ్రీ ఎంతో క్యూట్ గా లవ్వబుల్ గా కనిపిస్తూనే, తనలోని గ్లామర్ ని ఎలివేట్ చేసిన తీరుకు బోయ్స్ ముగ్ధులైపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. టాలీవుడ్ లో అత్యంత వేగంగా ఎదిగేసిన కథానాయికల జాబితాలో సాయిపల్లవి, కియరా అద్వాణీ, రష్మిక మందన్న, శ్రీలీల పేర్లు మార్మోగుతున్నాయి. ప్రతిభకు ప్రజలు పట్టంగడుగారనడానికి వీరంతా ఉదాహరణలు. ఇప్పుడు ఈ జాబితాలో భాగ్యశ్రీ పేరు కూడా చేరిపోనుందని అభిమానులు భావిస్తున్నారు. భాగ్యశ్రీ భవిష్యత్ ఉజ్వలంగా వెలిగిపోవాలని కూడా ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.

# గ్లామర్‌లోనే కాదు అభినయంలోను ది గ్రేట్



# వానరుడి లాంటి హీరో.. రావణుడి లాంటి విలన్!

అవినాశ్ తిరువీధుల హీరోగా నటిస్తూ.. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'వానర'. అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి అంకిత్ రెడ్డి నిర్మించారు. శంతను సమర్పిస్తున్నారు. సిమ్రాన్ చౌదరి కథానాయిక. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర టీజర్‌ను హీరో మంచు మనోజ్ గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. "వానరుడి లాంటి హీరోకి ఇష్టమైన బైక్‌ను రావణుడి లాంటి విలన్ తీసుకెళ్లిపోతే దాన్ని తిరిగి తెచ్చుకునేందుకు ఎంత దాకా వెళ్లాడు.. ఎలాంటి పోరాటం చేశాడు అన్నది ఈ చిత్ర కథాంశం. ఇది ఆద్యంతం ఊహకందని మలుపులతో థ్రిల్ పంచుతుంది" అన్నారు హీరో, దర్శకుడు అవినాశ్ తిరువీధుల. ఈ కార్యక్రమంలో హర్ష, జానకీరామ్, శివాజీ రాజా, సాయిమాధవ్ బుర్రా, సుజాత సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



## చలి.. చంపేస్తోంది!

ఉదయం బడికి వెళ్లే చిన్న పిల్లలు స్వెట్టర్లు వేసుకుని వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు.. ఎందుకంటే అపార్టుమెంటులాంటి పాఠశాలల్లో చలిగాలులు వేగంగా వీస్తాయని చెబుతున్నారు.. వాహనాలపై వెళ్లేవాళ్లు చెవుల్లో దూది వాడాలని, లేకపోతే ఇటీవల మార్కెట్లో చౌకగా దొరుకుతున్న ఇయర్ క్యాప్‌లను కొనుక్కొని వాడాలని చెబుతున్నారు. నామోషిగా భావిస్తే జలుబు చేయడం ఖాయమని తద్వార తుమ్ములు వస్తాయని చెబుతున్నారు. మంచు పడటం వల్ల ఇక ఆ రోజంతా తల బరువుగా ఉండటమే కాకుండా.. తలపోటు వచ్చే సమస్యలున్నాయని చెబుతున్నారు. ఇక మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్మం పొడిబారకుండా.. మార్కెట్లో దొరుకుతున్న అధునాతనమైన హీటర్లు, వెరైటీ స్వెట్టర్లు, వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.. ఇలా అన్ని అంశాల సమాహారం.. 'లేత చలిగాలిలో..'

# లేత చలిగాలిలో..

### వంటింటి వస్తువులతో ఎదుర్కొందామిలా..

శీతాకాలం ఆరంభంలో ఓ మాదిరిగా ఉన్న ఉష్ణోగ్రతలు వచ్చేసరికి గణనీయంగా పడిపోతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు చర్మ సౌందర్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా ఈ కాలంలో చర్మం పొడిబారటం, జుట్టు చిట్లిపోవటం వంటి ప్రధాన సమస్యలు ఎదుర్కొంటారు.. వీటి నుంచి బయట పడేందుకు అధికశాతం మంచి క్రీములపై ఆధారపడుతుంటారు. దీనివల్ల అందం మాటెలా ఉన్నా, దుష్ఫలితాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. పైగా పెద్ద మొత్తంలో డబ్బునూ వెచ్చించాల్సి ఉంటుంది. ఇంట్లో దొరికే వస్తువులతో చర్మ సౌందర్యానికి మరిన్ని మెరుగులు దిద్దుకోవచ్చని అంటున్నారు సింగరాయకొండకు చెందిన బ్యూటీషియన్ మాధవి. ఆమె అందించిన వివరాలు మీ కోసం.. ఖరీదు తక్కువ.. కాస్త శ్రమ పడితే సౌందర్యం మీ సొంతమంటున్నారు.

### సున్నిపిండే శ్రేయస్కరం..

శీతాకాలంలో పొడిచర్మం ఉన్న వారి బాధలు అంతా, ఇంతా కాదు. అలాగే జిడ్డు చర్మం కలిగిన వారికి ఫర్వాలేదు. పొడి చర్మం కలిగిన వారు రాత్రి సమయంలో నువ్వుల నూనె సబ్బును ఉపయోగించకుండా మామూలు నీటితో కడగాలి. రోజు ఇలా చేస్తే చర్మం నిగారింపు వస్తుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. సాధ్యమైనంత వరకు సబ్బు ఉపయోగించకపోవటం శ్రేయస్కరం. మరీ అవసరమైతే తైల శాతం ఎక్కువగా ఉన్న సబ్బులను వినియోగిస్తే మంచిది. అలాగే స్నానానికి సబ్బులు మినహాయించాలి. వాటి స్థానంలో సున్ని పిండి వాడితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. సబ్బు వాడకుండా సొంతంగా బాత్ పౌడర్‌ను సిద్ధం చేసుకోవచ్చు. సున్నిపిండిలో మినుములు, పచ్చిశనగపప్పు, బియ్యం, బావంచాలు, ఒట్టివేళ్లు, వేపాకు, తులసి, కర్జూరాలు బాగా కలిపి మిక్సీలో పౌడర్‌లా తయారు చేసుకోవాలి. అందులో సరిపడు పచ్చ కర్పూరం కలపాలి. ఈ పౌడర్‌ను సబ్బులకు బదులుగా వినియోగిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మం రంగు మెరుస్తూ మృధుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు, మచ్చలు కూడా పోతాయి. ఇలా చేయడం వల్ల ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు.

### కురుల నిగారింపు కోసం..

చర్మంతో పాటు జుట్టు పొడిబారటం.. చిట్లి పోవటం, చుండ్రు తదితర సమస్యలతో మహిళలు సతమతమవుతున్నారు. ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో కాలుష్యం కూడా ఎక్కువ. దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి వారు వారానికి ఒకరోజు కాకుండా రెండు రోజులకోసారి తలస్నానం చేయాలి. బయటకు వెళ్లే సమయంలో తలకు నూనె రాసుకోకూడదు. ఇలా రాసుకుని బయటకు వెళ్తే చుండ్రు అధికమయ్యే ప్రమాదం ఉంది. కొబ్బరి నూనెలో యూకలిప్టస్ నూనె లేదా బాదం నూనె కలపాలి. రాత్రి సమయంలో జుట్టుకు ఈ మిశ్రమాన్ని రాసుకుని ఉదయాన్నే గోరు వెచ్చని నీటితో తలస్నానం ఆచరించాలి. ఇలా చేయడం వల్ల జుట్టు మృధుత్వం సంతరించుకోడమే కాకుండా ఊడిపోవటం తగ్గుముఖం పడుతుంది.



### అదరం.. శీతలం..!

అమ్మాయిలను శీతాకాలం వేధిస్తోంది. చాలా మందికి ఈ సీజన్ పెద్దపులే. పెదాలను ఎలా కాపాడుకోవాలన్నదే వీరి ప్రధాన సమస్య. నిత్యం లిప్‌స్టిక్ వాడుతూ, వాటిని జాగ్రత్తగా కాపాడుకునే అమ్మాయిలు ఇటీవల ఎగ్జిమాతో బెంబేలెత్తిపోతున్నారు. ఆస్పత్రుల్లో క్యూ కడుతున్నారు. శీతాకాలమే వారి పాలిట శాపంగా మారిందట. అలాగని బెంగపడాల్సిన పనేమి లేదు. ఈ సమస్య నుంచి బయటపడటం చాలా సులభమంటున్నారు వైద్యులు.

### సమస్య ఏమిటంటే..

తడి ఆరే పెదాలను నాలుకతో తడి చేసుకోవడం పరిపాటి.. కానీ శీతాకాలం ఇలా చెయవద్దంటున్నారు వైద్యులు.. లాలాజలంలో కొన్ని గుణాలు పెదాల చుట్టూ ఎగ్జిమాను తయారు చేస్తాయట. ఇది 'లిప్ లిక్ డెర్మటైటిస్'కు దారితీస్తుందని వివరిస్తున్నారు. పెదాలపై పొలుసులు, వాటి చుట్టూ వలయాకారంలో చిన్ని పొక్కులు, దద్దుర్లు ఏర్పడతాయి. దురద కూడా పెడుతుంటాయి. దీంతో అమ్మాయిలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.



### గోరు వెచ్చని నీరే మంచిది..

చలి కాలంలో ఎక్కువ వేడి నీటితో తలస్నానం చేయకూడదు. గోరువెచ్చగా ఉంటేనే మంచిది. మందార ఆకు, మందారా పువ్వులు, మెంతులు రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే కలిపి తలకు పట్టించాలి. ఇలా గంట సేపు ఉంచిన తర్వాత తలస్నానం చేయాలి. జుట్టు చివర్ల పగిలిపోకుండా ఆరోగ్యమైన కురులు మీ సొంతమవుతాయి.

### యోగాతో హుషార్..

చలికాలం మనసు మాట వినదు. వెచ్చదనం కోసం వెంపర్లాడుతుంది. శరీరం మాత్రం ముసుగు తన్ని పడుకోవాలంటుంది. నిత్యం వ్యాయామం చేసేవారు, వాకింగ్ చేసేవారు.. ఈ ఒక్కరోజు దుమ్మా కొట్టేస్తే ఏమవుతుందిలే అనుకుంటారు..! అలా క్రమంగా వ్యాయామానికి దూరమైపోతారు. అలాగని చింతించకండి. ఎందుకంటే 'సరళ యోగా' ఉందిగా..!



### మనసు, శరీరంపై..

యోగా అంటే అదృష్టం అని ఒక అర్థం.. శీతాకాలం యోగాతో దినచర్య మొదలైతే రోజంతా హాయిగా ఉంటుందంటున్నారు ఈ రంగ నిపుణులు. అలవాట్లు, ఆలోచన విధానం, ఆహార నియమాలు, ప్రవర్తనలో మంచి మార్పులు వస్తాయంటున్నారు. కోపం, ఆందోళన, ఆవేశం పూర్తిగా తగ్గిపోయి, మనసు నిర్మలమై నియంత్రణలో ఉంటుందని అంటున్నారు గురువులు. మధుమేహం, ఆస్తమా, రక్తపోటు, గుండె, నడుం నొప్పి తదితర సమస్యలతో బాధపడేవారికి ఎంతగానో ఉపకరిస్తుందంటున్నారు. పొద్దున్నే చలిలోకి వెళ్లలేని వారికి ఇదెంతో ప్రయోజనకారి అంటున్నారు. జిమ్‌లు, ఫిట్‌నెస్ కేంద్రాల్లో వేలాది రూపాయలను వెచ్చించలేని వారికి సైతం యోగా చక్కని పరిష్కారం.

-ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్

# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్, సిరికొండ గ్రామపంచాయతీ, ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అవసరమైన పత్రాలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ అధికారులను ఐటిడిఏ ఉట్నూర్ పీవో యువ రాజ్ మర్మాట్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో తహసిల్దార్లు రమేష్, తుకారాం, ప్రవీణ్ కుమార్, ఎంపీడీవోలు నరేష్, రాయిస్ ఉల్లా, జీవన్ రెడ్డి, రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, రిటర్నింగ్ అధికారులు, బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన ప్రాంతాల్లో జీసీసీ అభివృద్ధికి కృషి చేయాలి



**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** గిరిజన సహకార సంస్థ(జీసీసీ) అభివృద్ధికి కృషి చేయాలని జీసీసీ ఉట్నూరు డివిజనల్ మేనేజర్ గుడిమల్ల సందీప్ కుమార్ అన్నారు. కాగజ్‌నగర్‌లోని జీసీసీ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జీసీసీ తరుపున గిరిజన ప్రాంతంలో ఉన్న డీఆర్‌డీపోలను బలోపేతం చేసి, బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించాలని చెప్పారు. అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలన్నారు. ధాన్యం, కందులు, మొక్కజొన్న, సోయావంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్‌బంకును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేనేజర్ మనోహర్, అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ హేమలత, సిబ్బంది చందు, ప్రదీప్, కిష్టు, సత్యం, ప్రవీణ్ పాల్గొన్నారు. జీసీసీ అభివృద్ధికి కృషి చేయాలని గిరిజన సహకార సంస్థ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్‌కుమార్ అన్నారు. ఆసిఫాబాద్ జీసీసీ సొసైటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసీసీని అభివృద్ధి చేసేందుకు సిబ్బంది, డైరెక్టర్లు కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్‌డీ పోలను బలోపేతం చేసి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త భవనాలు నిర్మించాలని, కందులు, మొక్కజొన్న, సోయా కొనుగోలు చేయాలన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి పట్టణం కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతినీ నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి దాగం శ్రీనివాస్,జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మందమర్రి పట్టణ అధ్యక్షులు శంకర్, మండలం అధ్యక్షులు రహీం బాబా, నాయకులు అభిలాష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పేరుతో మోసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** ఉద్యోగం పేరుతో మోసం చేసిన ప్రశాంత్ జవాడే, రాజేష్‌పై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్సై నాగ రాజు శుక్రవారం తెలియజేశారు. మహారాష్ట్ర సింగరేణి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి బాధితుని వద్ద నుండి రూ.2 లక్షలు వసూలు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసే మాటల నమ్మ వద్దని, నిర్భయంగా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని తెలిపారు. ఎలాంటి ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మాదక ద్రవ్యాలు దుష్ప్రభావాలపై అవగాహన



**సారంగాపూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** మండలంలోని చించోలి (బి) ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, గెస్ట్ స్పీకర్‌గా విచ్చేసిన ప్రముఖ ఇంపాక్ట్ ట్రైనర్ "తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో" సభ్యులు కొట్టూరి శ్రీకాంత్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డ్రగ్స్ అంటే ఏమిటి? అవి సమాజంలో ఎలా సరఫరా అవుతున్నాయి? వాటి బారిన పడితే శారీరకంగా, మానసికంగా ఎలాంటి అనర్థాలు జరుగుతాయి? అనే విషయాలను విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. యువత మత్తుకు బానిసలైతే కుటుంబాలు, సమాజం ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, వాటిని అరికట్టే మార్గాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు, ఉపాధ్యాయులు సునీత, అన్నపూర్ణ, మహేశ్వర్, రవిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరేసుకుని బలవన్మరణం

**ఉట్నూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** తాగిన మైకంలో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉట్నూర్ మండలంలోని పాత ఉట్నూర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాత ఉట్నూర్‌లో నివాసం ఉండే రాథోడ్ నూర్సింగ్(63) మద్యానికి బానిసయ్యాడు. మద్యానికి బానిసై తరుచుగా కుటుంబ సభ్యలతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి సైతం మద్యం తాగి వచ్చి గొడవలు చేస్తుండగా కుటుంబ సభ్యులు సర్ది చెబుతున్న సందర్భంగా అకస్మత్తుగా కింద పడిపోయాడు. ఈ సమయంలో తలకు దెబ్బ తగిలింది. ఆస్పత్రికి వెల్దామని చెప్పిన వినలేదు. మృతుడు ఎవరితో ఏం మాట్లాడకుండా తన ఇంట్లోని గదిలోకి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జడ్పీ సీఈవో గోవింద్‌ను సన్మానించిన అధికారులు



**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయబోతున్న జిల్లా పరిషత్ సీఈవో గోవింద్‌ను పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓను సన్మానించి, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికా రులు మాట్లాడుతూ, జెడ్పి సీఈవోగా ఆయన చేసిన సేవల ను కొనియాడారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.